అర్హులకు మేలు చేయడమే లక్ష్యం



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

- ఎమ్మెల్యేలు డాక్టర్ తిప్పేస్వామి, శంకరనారాయణ

మడకశిరరూరల్/మడకశిర/అమరాపురం/అగళి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. మడకశిర, అమరాపురం, అగళి, మండలాల్లో శుక్రవారం జగనన్న సురక్ష క్యాంపులు జరిగాయి. అదే విధంగా మడకశిర పట్టణంలోని కోటవీధి,ఆరేపేట వార్డు సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కదిరేపల్లిలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హత ఉండి పథకాలు పొందని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకూ సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం జగన్‌ను రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిపించుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను అందజేశారు. ఆయా కార్యక్రమంల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైస్ చైర్మన్లు రామచంద్రారెడ్డి, వెంకటలక్ష్మమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఈశ్వర్, కమిషనర్ ప్రభాకరరావు, తహసీల్దార్ ముస్రావలి, ఎంపీపీ కవిత, సర్పంచులు నర్సేగౌడు, కరియన్న,ఎంపీటీసీ మూర్తి, మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణానాయక్, ఎంపీడీఓ సోనిబాయి, డిప్యూటీ తహసీల్దార్ బాలాంజినేయులు, ఈఓఆర్డీ శైలజ, కార్యదర్శులు కృష్ణమూర్తి, వరదరాజులు, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్రయాదవ్ పాల్గొన్నారు.

గుడిబండ: నవరత్నాల్లోని పథకాల అమలుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ విప్లవం తీసుకొచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి అన్నారు. గురువారం మండల పరిధిలోని వీరజ్జనపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. మూడేళ్లలో ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్లను అందజేశారు. కార్యక్రమంలో వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగన్న, ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, ఎంపీడీఓ రామారావు, సర్పంచులు యంజారేగౌడు,రంగస్వామి, సింగల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ రవి, ఎంపీటీసీ రాజు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కె.శివకుమార్, బీసీ, ఎస్సీ సెల్ కన్వీనర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో విప్లవాత్మక మార్పు

రొద్దం: పల్లె, పట్టణాల్లో జగనన్న సురక్షతో విప్లవాత్మక మార్పు వచ్చిందని ఎమ్మెల్యే శంకరనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సచివాలయం-3 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మట్లాడుతూ ప్రభుత్వం కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డుల్లో మార్పులు వంటివి చాలా సులభతరం చేస్తూ ప్రభుత్వం వ్యవస్థను ప్రజల చెంతకు చేరవేసిందన్నారు. తహసీల్దార్ అనంతచారి, ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్, ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, సచివాలయాల సమన్వయకర్త ఆర్‌పి రవిశేఖర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీనారాయణరెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతీరెడ్డి, స్థానిక సర్పంచ్ రూప, ముఖ్య నాయకులు ఎస్.నారాయణరెడ్డి, రాజారెడ్డి, రాజ్‌గోపాల్‌రెడ్డి, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం

హిందూపురం/చిలమత్తూరు: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని 2024లో మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు విభేదాలన్నీ పక్కనపెట్టి గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని నియోజకవర్గ సమన్వయకర్త దీపిక భర్త గుడ్డంపల్లి వేణురెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం హిందూపురం పార్టీ కార్యాలయం, లేపాక్షి ఆర్‌జేహెచ్ కమ్యూనిటీ హాల్, చిలమత్తూరు న్యకాపరమేశ్వరీదేవి కల్యాణ మంటపంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలవచ్చన్నారు. ఆదివారం తూమకుంట చెక్‌పోస్టు నుంచి టీఎస్ దీపిక ఆధ్వర్యంలో భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ప్రతి మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, సక్కలపల్లి శ్రీరామిరెడ్డి, లేపాక్షి మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ అంజనరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



హిందూపురం: మాట్లాడుతున్న వేణురెడ్డి

వివాదాల్లో చిలమత్తూరు పీహెచ్‌సీ టాప్

చిలమత్తూరు: నిత్యం ఫిర్యాదులు, వివాదాలతో చిలమత్తూరు పీహెచ్‌సీ జిల్లాలోనే తొలిస్థానంలో ఉందని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మంజువాణి అన్నారు. పీహెచ్‌సీలో జరుగుతున్న వివాదాస్పద పరిస్థితుల నేపథ్యంలో డీఎంహెచ్‌ఓ కృష్ణారెడ్డి ఆమెను విచారణాధికారిగా నియమించారు.. శుక్రవారం ఆమె పీహెచ్‌సీకి వచ్చి విచారణ చేపట్టారు. సమన్వయంతో పనిచేసి రోగులకు ఇబ్బందులు రాకుండా చూసుకోవడం మాని, నిత్యం వివాదాలను సృష్టించి ఆస్పత్రి ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని మండిపడ్డారు..వైద్యుల మధ్య సమన్వయం లేకపోవడంతో పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు గ్రూపులు కట్టి ఆస్పత్రి పరువు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు..కాగా ఇటీవల 104 వాహనం మదిరేపల్లిలో నిర్వహించిన క్యాంప్‌లో వైద్యురాలు తేజశ్విని గోలీలు ఆడటాన్ని సిబ్బంది వీడియో తీశారు..ఆమె ఆస్పత్రిలో సీట్లో కూర్చొని నిద్రించడాన్ని ఫోటోలు తీయడం దుమారాన్ని రేపాయి..మరో వైద్యుడు హర్షమిత్ర రోజూ అనంతపురం నుంచి ఉదయం 11 గంటలకు ఆస్పత్రికి వస్తున్నాడు..ఇటీవలే వైద్యం చేయడం మరచి జబర్దస్త్ చూస్తూ క్యాంప్‌లో గట్టిగా నవ్వడం కలకలం రేపింది..ఆ వీడియో కూడా బయటకు రావడం చర్చనీయాంశం అయ్యింది...ఇక వైద్యాదికారి రామకృష్ణ మొత్తం సిబ్బంది వ్యతిరేకంగా ఉండటంతో సమస్యలు ఎక్కువయ్యాయి. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ విచారణ నివేదికను డీఎంహెచ్‌ఓకు అందజేస్తామన్నారు. వైద్య సేవల్లో డివిజన్ స్థాయిలో చిలమత్తూరు పీహెచ్‌సీ చివరిస్థానంలో ఉందని, జిల్లాలో చివరి నుంచి నాలుగోస్థానంలో ఉందన్నారు..అబా లింకేజీ చేయాలని, ఆర్సీహెచ్ పోర్టల్‌లో ఈసీ కపుల్, గర్భిణుల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సిబ్బంది తమ పనితీరు మార్చుకోవాలని సూచించారు..గొడవలు, వివాదాలకు దూరంగా ఉండి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు..కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చిలమత్తూరు పీహెచ్‌సీలో విచారణ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మంజువాణి

ఎంఎల్‌హెచ్‌పీ ఆత్మహత్యాయత్నం

పీహెచ్‌సీలో పనిచేసే వైద్యురాలు తేజశ్విని 104 సేవల్లో భాగంగా కొద్ది రోజుల క్రితం మదురేపల్లి గ్రామంలో గోలీల ఆట ఆడిన సంఘటన వీడియో వైరల్ అయ్యింది. ఇదే విషయంపై శుక్రవారం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విచారణ చేశారు. అయితే ఆ వీడియో కోడూరు ఎంఎల్‌హెచ్‌ఓగా పనిచేస్తున్న పావని తీశారని పలువురు అంటున్నారని.. మనస్థాపానికి గురై పావని నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. తోటి సిబ్బందికి మిస్ యూ అంటూ మెసేజ్ చేసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టుగా తెలుస్తోంది..

ఘనంగా బాబయ్య స్వామి గంధం వేడుకలు



గంధం మోసుకెళ్తున్న దర్గా పీఠాధిపతి తాజ్‌బాబా

పెనుకొండ: పట్టణంలో పవిత్ర బాబయ్య దర్గాలో చిన్న బాబయ్య స్వామి గంధం వేడుకలు శుక్రవారం తెల్లవారుజామున ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా అర్ధరాత్రి బాబయ్య స్వామి పీఠాధిపతి తాజ్‌బాబా తన ఇంటి వద్ద నుంచి గంధాన్ని తలపై మోసుకొని చిన్నబాబయ్య స్వామి సమాధికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

హర్ దిల్‌మే వైఎస్సార్ హమ్ సబ్ జగన్‌కే సాత్

హిందూపురం: ముస్లింల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట ఉంటామని ముస్లిం పెద్దలన్నారు. హర్ దిల్ మే వైఎస్సార్ హమ్ సబ్ జగన్‌కే సాత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి మైనార్టీ వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శి ఇమ్రాన్ ఆధ్వర్యంలో నింకంపల్లి మసీదులో సమావేశం నిర్వహించారు. మసీదు కమిటీ అభ్యర్థన మేరకు మసీదు ప్రహరీ, శ్మశాన వాటిక ప్రహరీ నిర్మాణానికి వక్ఫ్ బోర్డు ద్వారా నిర్మాణాలు చేయడానికి ప్రతిపాదనలు, అంచనాలు సేకరించారు. మసీదు కమిటీ ముత్తవల్లి అంజాద్, కౌన్సిలర్ ముస్తక్ పాల్గొన్నారు.

మానవహక్కుల జ్యుడీషియల్ మెంబర్‌కు తేనీటి విందు

పెనుకొండ: పట్టణంలోని బార్ రూంలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ జ్యుడీషియల్ మెంబర్ డి. సుబ్రహ్మణ్యంకు న్యాయవాదులు తేనీటి విందు ఇచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తికి వచ్చిన ఆయన.. అనంతరం పావగడ శనేశ్వరస్వామి దర్శనానంతరం తిరుగు ప్రయాణంలో పెనుకొండ న్యాయవాదులను ఆయన కలిశారు. గతంలో తాను పెనుకొండ న్యాయమూర్తిగా పని చేశానని గుర్తు చేశారు. అనంతరం ఆయన న్యాయవాదులతో సుదీర్ఘంగా ముచ్చటించారు. శంకరరావు, ఏజీపీ భాస్కరరెడ్డి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, సీనియర్ న్యాయవాదులు చంద్రశేఖర్ రెడ్డి, మల్లిరెడ్డి, ఆసిఫ్, అబూబకర్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం మోడల్ మండలంగా మడకశిర

మడకశిరరూరల్: ప్రకృతి వ్యవసాయం ద్వారా అద్భుత ఫలితాలు సాధించడంతో రాష్ట్ర ప్రభుత్వ రైతు సాధికార సంస్థ (ఆర్‌వైఎస్‌ఎస్) మడకశిరను మోడల్ మండలంగా ఎంపిక చేసిందని ప్రకృతి వ్యవసాయం కో–ఆర్డినేటర్ రమేష్ తెలిపారు. శుక్రవారం ఆర్‌వైఎస్‌ఎస్, ఢిల్లీ నుంచి వచ్చిన అధికారుల బృందం కొడిగానిపల్లిలో సమావేశం నిర్వహించారు. శనివారం గ్రామాల్లో పర్యటించి రైతుల అభిప్రాయాలను అధ్యయనం చేస్తామన్నారు.

ఆర్థిక సాయం అందజేత

లేపాక్షి: మండలంలోని కోడిపల్లికి చెందిన నాగభూషణ కుటుంబ సభ్యులకు అతని స్నేహితులు రూ.17,350 ఆర్థిక సాయం శుక్రవారం అందజేశారు. నాగభూషణ కొన్ని నెలల క్రితం గుండె జబ్బుతో మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వారికి జీవనం గడవడం కష్టంగా ఉండడంతో.. చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి 1993–94 బ్యాచ్ విద్యార్థులు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ జయంతి

పెనుకొండ: పట్టణంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు శనివారం ఉదయం 7 గంటలకు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల, టౌన్ కన్వీనర్లు నాగలూరుబాబు, బోయ నరసింహ శుక్రవారం తెలిపారు. మహానేత విగ్రహం ముందు కేక్ కట్ చేసి, పూలమాల వేసి, నివాళులర్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పాల్గొంటారన్నారు.

సోమందేపల్లి: మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకట రత్నంలు ఓ ప్రకటనలో తెలిపారు.

పరిగి: మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలు జరుపుతున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9.30 గంటలకు స్థానిక వైఎస్ఆర్ సర్కిల్‌లో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద పూల మాల వేసి, నివాళులర్పిస్తామన్నారు.